జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక



యాసంగిలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

WANTED

సమాజంలో ప్రజాధారణ పొందుతున్నజన సంఘర్షణ దిన పత్రికలో పని చేయుటకు మండల. జిల్లా స్థాయిలో రిపోర్టర్స్ కావలెను.అనుభవం కలవారికి ప్రాధాన్యత కలదు, కొత్తవారికి అవకాశం కలదు

నిజామాబాద్ | బుధవారం 4 - 11 - 2026 | సంపుటి : 03 | సంచిక : 271 | పేజీలు : 8 | వెల రూ. 8.00/- | ఎడిటర్ : రాచమల్లు మాధవి

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor

జగన్‌పై కేసు నమోదు



పులివెందులలో కేసు నమోదు చేసిన పోలీసులు

- జగన్‌పై కేసు నమోదు చేసిన పులివెందుల పోలీసులు
- పోలింగ్ రోజు ఆర్వో కార్యాలయం ముందు జగన్ ధర్నా
- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని పోలీసుల కేసు
- ఎంపీ అవినాష్ రెడ్డిపైనా కేసు నమోదు
- వైసీపీ ఏజెంట్లను అడ్డుకున్నారని జగన్ ఆరోపణలు

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :
పులివెందులలో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై కేసు నమోదైంది. పులివెందులలో పోలింగ్ రోజు మున్సిపల్ కార్యాలయం దగ్గర వైఎస్ జగన్ ధర్నా చేశారు. ఆర్వో ఆఫీసు ముందు ఆయన బైఠాయించిన సంగతి తెలిసిందే. అయితే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ధర్నా చేశారని పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్‌తో పాటుగా ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్సార్సీపీనేతలపై కేసులు ఫైల్ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కేసు నమోదైంది. జగన్ సొంత నియోజకవర్గమైన కడప జిల్లా పులివెందులలో పోలీసులు కేసు ఫైల్ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజు పులివెందుల ఆర్వో కార్యాలయం దగ్గర వైఎస్సార్సీపీ నేతలు, ఏజెంట్లతో కలిసి జగన్ ధర్నా



జగన్ పాలనను జనం మర్చిపోలేదు

రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో కూటమికి 95 శాతం స్థానాలు

జగన్ విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదనడానికి ఇదే నిదర్శనం
సూపర్ సిక్స్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే గెలుపునకు కారణం
ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజల తీర్పు కూటమికేనని తేలింది
కార్యకర్తల కష్టం, ప్రజల నమ్మకానికి దక్కిన గుర్తింపు ఈ విజయం

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :
రాష్ట్రంలోని పురపాలక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి చారిత్రక విజయం దిశగా దూసుకుపోతోంది. దాదాపు 95 శాతం స్థానాలను కైవసం చేసుకుని, ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచల విశ్వాసాన్ని మరోసారి నిరూపించుకుంది. ఈ అపూర్వ విజయంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విజయం కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమకు, ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి దక్కిన గుర్తింపు అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిబద్ధత, యువనేత నారా లోకేశ్ దార్శనికతతో పాటు రాష్ట్ర బీజేపీ

అణు దాడి జరిగితే 24 గంటలు బయటకు రావొద్దు

- అణు దాడి నుంచి రక్షణకు ఇరాన్ 8 నిమిషాల వీడియో విడుదల
- కనీసం 24 గంటలు ఆశ్రయంలోనే ఉండాలని సూచన
- ఏసీలు, బయట గాలిని తెచ్చే వెంటిలేషన్ వ్యవస్థలు ఆపేయాలంటూ వీడియో
- కిటికీలకు దూరంగా బేస్‌మెంట్లలో ఆశ్రయం పొందాలని సూచన
- పికాక్స్ మౌంటెయిన్‌పై అమెరికా దాడి ఊహాగానాల వేళ మార్గదర్శకాల విడుదల

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :
అమెరికా దాడి చేస్తుందనే ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం ప్రజలకు అరుదైన అణు దాడి రక్షణ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎనిమిది నిమిషాల



నిడివి ఉన్న వీడియోలో అణు విస్ఫోటనం జరిగితే ఎలా ప్రాణాలు కాపాడుకోవాలో వివరించింది. భవనాల బేస్‌మెంట్లు, కిటికీలు లేని లోపలి గదుల్లో ఆశ్రయం

ఎన్నికల్లో కూటమి ప్రభంజనం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ఘన విజయం
- కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారన్న పెమ్మసాని
- వైసీపీ హయాంలోని అరాచకాలకు, నేటి ప్రజాస్వామ్య ఎన్నికలకు తేడా ఇదేనని వ్యాఖ్య
- ఈవీఎంలపై వైసీపీది తప్పుడు ప్రచారం అని, బ్యాలెట్‌తోనూ ప్రజలు తిరస్కరించారని వెల్లడి



ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :
ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి చారిత్రాత్మక విజయం సాధించడంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర, అరాచక

ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

స్థానిక ఎన్నికల ఫలితాలపై స్పందించిన సీఎం చంద్రబాబు
సుపరిపాలనను చూసే ప్రజలు కూటమికి ఓటేశారని వెల్లడి
రాజకీయాల కన్నా ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత అని ఉద్ఘాటన
అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేశామని వివరణ
ప్రజలు మెచ్చే పాలన అందించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ



ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు స్పందించారు. వెలువడుతున్న ఫలితాల్లో అధికార కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా పయనిస్తోందని తెలిపారు. సాయంత్రానికి పూర్తిస్థాయి ఫలితాలు వెలువడి, మరింత స్పష్టత రానుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలు తమ ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు

ఇది సుపరిపాలనకు దక్కిన విజయం



అని ఆయన అభివర్ణించారు. “మేం చేస్తున్న సుపరిపాలనను మెచ్చి, మా పనితీరును గమనించే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు. ‘గుడ్ పాలిటిక్స్, గుడ్ గవర్నెన్స్’ అనేదే నా ప్రాధాన్యత. రాజకీయమా, ప్రజల సమస్యల పరిష్కారమా అంటే.. నేను ఎప్పుడూ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తాను” అని చంద్రబాబు స్పష్టం చేశారు. అర్ధబ్ తుపాను సమయంలో మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు సహాయక చర్యల్లోనే నిమగ్నమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ.. “అనునిత్యం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికే పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇప్పటికే వెలిగొండ ద్వారా నీటిని అందించాం. అమరావతి పనులు పరుగులు పెట్టిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన రోడ్లను ఇప్పుడు నిర్మిస్తున్నాం” అని తెలిపారు. అయితే, అన్ని సమస్యలు పరిష్కరించామని చెప్పడం లేదని, వారసత్వంగా వచ్చిన కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయని ఆయన అంగీకరించారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని హామీ ఇచ్చారు. కొందరు విమర్శలు చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా ప్రజాసేవకే అంకితమయ్యామని చంద్రబాబు అన్నారు. “లబ్ధి పొందుతూ కూడా ఎగతాళి చేసేవారు ఉంటారు. కులాలు, మతాలు, మాకు ఓటు వేయని వారు అనే భేదాలు మేం చూడటం లేదు. అందరి కోసం పనిచేస్తున్నాం. ప్రజలు మెచ్చే పాలన అందించి, వారి ఇబ్బందులను దూరం చేయడమే మా లక్ష్యం” అని వివరించారు. ప్రజలు ఇదే విధంగా కూటమిని ఆశీర్వదించి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


అణు దాడి జరిగితే 24 గంటలు బయటకు రావొద్దు



పౌందాలని, తలుపులు, కిటికీలు మూసివేయాలని సూచించింది. బయట గాలిని లోపలికి తీసుకొచ్చే ఏసీలు, వెంటిలేషన్ వ్యవస్థలను నిలిపివేయాలని తెలిపింది. దాడి తర్వాత కనీసం 24 గంటల పాటు ఆశ్రయంలోనే ఉండాలని, ప్యాక్ చేసిన ఆహారం, సీసాల్లోని నీటిని మాత్రమే వినియోగించాలని హెచ్చరించింది. ఈ మార్గదర్శకాలను ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ అక్టోబర్ 29న ప్రచురించింది. ఒకవేళ అణు విస్ఫోటనం సమయంలో ఎవరైనా బయట ఉంటే.. పేలుడు వెలుగును నేరుగా చూడొద్దని, నేలపై పడుకుని తల, ముఖాన్ని కాపాడుకోవాలని సూచించింది. పేలుడు ప్రభావం తగ్గిన తర్వాత సమీపంలోని బలమైన భవనంలోకి వెళ్లాలని తెలిపింది. వాహనాల్లో ఆశ్రయం పొందడం సురక్షితం కాదని స్పష్టం చేసింది. రేడియోధార్మిక ధూళి శరీరంపై పడితే బయట దుస్తులను జాగ్రత్తగా తొలగించి, మూసిన సంచిలో ఉంచాలని, చర్మం, జుట్టును సబ్బు, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలని సూచించింది. రేడియేషన్ ప్రభావం తగ్గించేందుకు వాడే అయోడిన్ మాత్రలను వైద్యుల సలహా లేకుండా తీసుకోవద్దని హెచ్చరించింది. అధికారిక సమాచారం కోసం బ్యాటరీతో పనిచేసే రేడియోలను సిద్ధంగా ఉంచుకోవాలని కూడా పేర్కొంది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్ అత్యవసర సేవల విభాగం రూపొందించిన ఈ వీడియో వెలువడటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. నతాంజ్ అణు కేంద్రానికి సమీపంలోని పికాక్స్ మౌంటెయిన్‌పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందన్న ఊహాగానాల మధ్య ఈ సూచనలు వచ్చాయి. అక్టోబర్ 16న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశాన్ని ప్రస్తావించినప్పటికీ, అణ్వాయుధాలు ఉపయోగించబోమని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడి కోసం అమెరికాపై ఒత్తిడి తెస్తున్నారంటూ జర్నలిస్ట్ టక్కర్ కార్ల్‌సన్ చేసిన ఆరోపణలు కూడా ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. అయితే ఈ మార్గదర్శకాలు ఇరాన్ నిర్వహిస్తున్న పౌర రక్షణ వారోత్సవాల్లో భాగంగా విడుదలయ్యాయని సమాచారం.

నగరి, పుత్తూరులో పలు వార్డులు గెలుచుకున్న వైసీపీ

రోజాను కలిసిన వైసీపీ విజేతలు
విజేతలను అభినందించిన రోజా
మూడు పార్టీలు కలిసి వైసీపీపై పోటీ చేశాయని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్ : నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు పలు వార్డుల్లో విజయం సాధించారు. నగరి మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డులను వైసీపీ కైవసం చేసుకోగా, పుత్తూరులో 4 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నగరిలో 3, 15, 18, 23, 26, 28, 38 వార్డులతో పాటు, పుత్తూరులో 4, 27, 29, 36 వార్డుల్లో వైసీపీ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు మాజీ మంత్రి రోజాను కలిశారు. ఈ సందర్భంగా విజేతలను రోజా అభినందించారు. అనంతరం రోజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల నామినేషన్ల సమయంలో రౌడీయిజం, గూండాయిజంతో తమ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆమె ఆరోపించారు. మూడు పార్టీలు కలిసి వైసీపీపై పోటీ చేశాయని, అయినప్పటికీ తమ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలవడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని రోజా మండిపడ్డారు. పోలీసులు, అధికారులను అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం విజయాలు సాధించిందని విమర్శించారు. ఇన్ని ఇబ్బందులు పెట్టినా వైసీపీ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని ఆమె స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో రౌడీ రాజకీయాలకు ప్రజలు ఓటుతోనే సమాధానం చెబుతారని, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రోజా ధీమా వ్యక్తం చేశారు.

జగన్‌పై కేసు నమోదు

చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ఆందోళన చేసిందనుకు జగన్‌పై కేసు నమోదు చేశారు. పులివెందుల మున్సిపాలిటీలో తమ ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల్లోకి రాకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ జగన్ నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. జగన్‌తో పాటుగా కడపం ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు, ఏజెంట్లపైనా కేసులు నమోదయ్యాయి. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజు పులివెందులలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చారు. ఆయన, కడప ఎంపీ అవినాష్ రెడ్డితో పాటుగా పార్టీ నేతలు, కేడర్‌తో కలిసి పులివెందులలోని ఆర్వో కార్యాలయం ముందు బైఠాయించారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదన్నారు. వెంటనే ఆర్వో



జగన్ దగ్గర నుంచి వినతిపత్రం స్వీకరించారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ అపహాస్యమైందని.. దారుణంగా ప్రజాస్వ?్యాన్ని ఖూనీ చేస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో రీ పోలింగ్ జరపాలని డిమాండ్ చేశారు జగన్.

పులివెందులలోని పోలింగ్ బూత్‌లలో వైఎస్సార్సీపీ ఏజెంట్లు లేకుండా.. వారిని లోపలికి అనుమతించడం లేదన్నారు. పోలింగ్ బూత్‌లను టీడీపీ నేతలు ఆక్రమించారని ఆరోపించారు. పోలీసులు, అధికారులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం నియోజకవర్గంలోనే పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు జగన్. వీళ్లు ఏంచేసినా మరో రెండేళ్లేనని, ఆ తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.. అప్పుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడతామన్నారు. అలాగే ఈ ఘటనలపై విచారణ చేయిస్తామన్నారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే రాబోయే రోజుల్లో ?లో ఇక ఎన్నికలు జరగవని.. తాను పిలుపు ఇచ్చి ఉంటే ఈ ఎన్నికలే ఆగిపోయేవన్నారు. తాను కానీ ప్రజాస్వామ్యంపై గౌరవంతోనే అలా చేయలేదన్నారు వైఎస్ జగన్. అనంతరం జగన్ ఓటు వేయకుండా బెంగళూరు వెళ్లిపోయారు. పులివెందులలో రీ పోలింగ్‌కు అనుమతిస్తే అప్పుడు వచ్చి ఓటేస్తానన్నారు.

జగన్ పాలనను జనం మర్చిపోలేదు



నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ప్రజలు జై కొట్టారన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగకుండా పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

జగన్ విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదు : జగన్ సాగించిన ఐదేళ్ల విధ్వంస పాలనను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన తీర్పునే పురపాలక ఎన్నికల్లోనూ ప్రజలు పునరావృతం చేశారని, వైసీపీ పాలన పట్ల ప్రజల్లో ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ఇప్పటికైనా ఆ ‘గొడ్డలి పార్టీ’ తమ తప్పుడు, విష ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఏకంగా 62 పిటిషన్లను కోర్టుల్లో దాఖలు చేసి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. “ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ, ఎక్కడో ఏదో జరిగిపోయిందంటూ ఫేక్ ప్రచారాలతో ప్రజలను భయపెట్టాలని చూశారు. కానీ, ప్రజలు చాలా విజ్ఞులు. ఎవరు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారో, ఎవరు మోసం చేస్తున్నారో వారికి పూర్తి స్పష్టత ఉంది. అందుకే వైసీపీని మరోసారి చిత్తుచిత్తుగా ఓడించారు” అని పల్లా పేర్కొన్నారు.

బ్యాలెట్ అయినా.. ఈవీఎం అయినా.. తీర్పు ఒక్కటే : ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగినా కూటమి పార్టీలకే ప్రజలు పట్టం కట్టారని, దీన్నిబట్టి ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా ప్రజల నమ్మకం కూటమిపైనే ఉందని నిరూపితమైందని పల్లా తెలిపారు. పులివెందుల, పుంగనూరు వంటి ప్రాంతాల్లో వైసీపీ సృష్టించిన ఘర్షణలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని వివరించారు. ఈ అద్భుత విజయం క్షేత్రస్థాయిలో శ్రమించిన కూటమి కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితమని, పార్టీల జెండాలు మోసి పోరాడిన ప్రతి కార్యకర్తకు సెల్యూట్ చేస్తున్నానని అన్నారు.

సంక్షేమం, అభివృద్ధే విజయానికి బాటలు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ‘సూపర్ సిక్స్’ హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుండటమే ఈ విజయానికి ప్రధాన కారణమని పల్లా శ్రీనివాసరావు విశ్లేషించారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించే ‘దీపం 2.0’ వంటి పథకాలు ప్రజల్లో ప్రభుత్వానికి కొండంత నమ్మకాన్ని పెంచాయన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేయడం, పారిశ్రామిక ప్రగతికి బాటలు వేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికే రావడం కూటమి నాయకత్వంపై పారిశ్రామికవేత్తలకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ గెలుపుతో తమపై బాధ్యత మరింత పెరిగిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని, 2029లో మళ్లీ సగర్వంగా ప్రజల ముందుకు వస్తామని పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో కూటమి ప్రభంజనం

పాలనను ప్రజలు తమ ఓటుతో నిర్వ్వంద్వంగా తిరస్కరించారని, కూటమి ప్రభుత్వ సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గెలుపు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ల సమష్టి నాయకత్వంపై ప్రజలు ఉంచిన అచంచల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చిందని పెమ్మసాని వివరించారు. పేదలకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, వికలాంగులకు అందిస్తున్న రూ.4,000, రూ.6,000 పెన్షన్లు, ‘తల్లికి వందనం’, ‘దీపం’, ‘అన్నదాత సుఖీభవ’ వంటి పథకాల ద్వారా సుమారు రూ.1,50,000 కోట్ల సంక్షేమాన్ని నేరుగా ప్రజలకే అందించామని తెలిపారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ, ‘రాయలసీమ రైజింగ్’ వంటి కార్యక్రమాలతో యువతకు, వెనుకబడిన ప్రాంతాలకు భరోసా ఇస్తున్నామని, మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తున్నాయని కొనియాడారు.

అరాచక పాలనకు, ప్రజాస్వామ్య పాలనకు తేడా ఇదే : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికలకు, నేటి కూటమి పాలనలో జరిగిన ఎన్నికలకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని పెమ్మసాని ఎద్దేవా చేశారు. 2019 తర్వాత జగన్ ప్రభుత్వం ప్రత్యర్థులపై గంజాయి, హత్యాయత్నం కేసులు పెడతామని బెదిరించి, పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపేస్తామని ఒత్తిడి చేసి నామినేషన్లు వేయనీయకుండా చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ వార్డులు కలిపి 1,44,000 స్థానాలకు గాను 50,000 స్థానాలను, అంటే 35 శాతం సీట్లను బలవంతంగా ఏకగ్రీవం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు అత్యంత శాంతియుతంగా ఎన్నికలు జరిగాయని, ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారని అన్నారు. ఫలితాలు వెల్లడైన 92 మున్సిపాలిటీల్లో 88 చోట్ల, అంటే 90 శాతానికి పైగా స్థానాల్లో ప్రజలు కూటమికి పట్టం కట్టారని వెల్లడించారు.

ఈవీఎంలపై నెపం కాదు.. ప్రజల తిరస్కరణే కారణం : ఓడిపోతే ఈవీఎంలపై నెపం వేయడం వైసీపీకి అలవాటైందని పెమ్మసాని మండిపడ్డారు. 2023లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, 2024 తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు, నేటి స్థానిక సంస్థల ఎన్నికలు అన్నీ బ్యాలెట్ పేపర్లతోనే జరిగాయని, అన్నింటిలోనూ వైసీపీని ప్రజలు చావుదెబ్బ కొట్టారని గుర్తుచేశారు. వైసీపీ మార్చాల్సింది మిషన్లను కాదని, ప్రజల్లో వారిపై ఉన్న వ్యతిరేకతను గుర్తించాలని హితవు పలికారు. ఎంతటి భావోద్వేగాలు ఉన్నా సంయమనం పాటించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని, ఆయన నాయకత్వ పటిమ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో నిలిచిపోయిన 92 కేంద్ర ప్రభుత్వ పథకాలను తిరిగి పట్టాలెక్కించామని పెమ్మసాని తెలిపారు. కేంద్ర సహకారంతో 3 లక్షల గ్రామీణ ఇళ్లు, ‘జల్ జీవన్ మిషన్’ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి, గుంతలు పడ్డ రోడ్ల మరమ్మతులు, పోలవరం సహా 36 ప్రాజెక్టులకు రూ.35,000 కోట్లతో పనులు వేగవంతం చేశామన్నారు. జగన్ ప్రభుత్వం 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచితే, తాము ‘ట్రూ-డౌన్’ విధానంలో ప్రజలపై భారం పడకుండా చూస్తున్నామన్నారు. రాబోయే రెండున్నరేళ్లలో మరింత కసితో పనిచేసి ఏపీని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుపుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మెదక్ మండలం పాతూర్ గ్రామానికి చెందిన మైలీ బాగయ్య అనారోగ్య కారణంతో మరణించారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ గారికి తెలియజేయగా వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సోముల శ్రీకాంత్,ఏగొండ, సత్తయ్య, శ్రీశైలం,గోపాల్, భగయ్య, చంద్రయ్య,రామవ్వ, సిద్ధమ్మ, నరసమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందిన ఎస్ఐ బాలరాజు సేవలు మరువలేనివి.

- **ఆయన బదిలీ బాధాకరం.**
- **బీజేపీ నాయకులు ఘన సన్మానం.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రెండు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించిన డి.బాలరాజు తనదైన ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. తన విధి



నిర్వహణలో భాగంగా కేవలం పోలీస్ అధికారిగానే కాకుండా,ప్రజలతో మమేకమై, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా, అభిమానంగా కలిసిమెలిసి ఉండే వ్యక్తిత్వంతో రామాయంపేట మండల ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.సమాజ సేవే లక్ష్యంగా గ్రామాల్లో అనేక సామాజిక కార్యక్రమాలను ముందుండినడిపిస్తూ,యువతకు మంచి మార్గదర్శకంగా,ఆదర్శంగా నిలిచారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా సమర్థవంతంగా నిర్వర్తించారు.రెండు సంవత్సరాలకు పైగా రామాయంపేట ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం, ప్రజలు ఆయనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు చూస్తుంటే ఆయన బదిలీ కావడం కొంత బాధాకరమైన విషయమే. అయినప్పటికీ ఉద్యోగ ధర్మంలో భాగంగా బదిలీపై వెళ్తున్న ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఎస్ ఐ బాలరాజు ఎక్కడ విధులు నిర్వహించినా ఇదే అంకితభావంతో,మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని భారతీయ జనతా పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.రామాయంపేట మండల ప్రజల ఆదరాభిమానాలు,ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, మాజీ పట్టణ అధ్యక్షుడు భానుచందర్,పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కల అనిల్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మెంగర్తి రంగయ్య,పట్టణ నాయకుడు బండి గిరి, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగరాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం.

బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నత్నైపల్లి గ్రామంలో బీజేపీ నాయకుడు ఎల్లం గారి నాన్న మరణించిన విషయాన్ని తెలుసుకుని ఎల్లం గారిని పరామర్శించారు.వారి కుటుంబానికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా



ఇవ్వడంజరిగింది.అనంతరం ఇబ్రహీంబాద్ గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకుడు అరిగే వెంకటేశం అనే రైతు వ్యవసాయ పొలం వద్ద కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది.ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామానికి వెళ్లి సంతాపం తెలియజేయడం జరిగింది..అనంతరం పెద్దగోట్టిముకుల గ్రామంలో పెంటయ్య గుప్తా కుటుంబాన్ని రామర్శించిన మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి
పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీఓ మేడం

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3/(జన సంఘర్షణ) : జిల్లా: ఈరోజు సీడీపీఓ మేడం హంగర్గ ఫారం-1, హంగర్గ ఫారం-2, తిరుమలాపూర్, చేతన్‌నగర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ..!!!! కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల నమోదులు పెంచడంతో పాటు, చిన్నారుల హాజరు శాతాన్ని మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారాన్ని వండించి అందించాలని, కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే తల్లుల సమావేశాలను ఏర్పాటు..!!!! చేసి చిన్నారుల ఆరోగ్యం, బరువు, ఎత్తు వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. తనిఖీలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని రిజిస్టర్లను పరిశీలించి, నిర్వహణ తీరును సమీక్షించారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యపై ప్రత్యేక..!!! శ్రద్ధ వహిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని సీడీపీఓ సూచించారు.



ఉర్సు వేడుకల్లో పాల్గొన్న పద్మాదేవేందర్‌రెడ్డి.





- **ఘన స్వాగతం పలికిన బాచారం గ్రామ సర్పంచ్ పవిత్ర దుర్గయ్య.**
- **మహిళలతో ఆప్యాయ పలకరింపు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం బాచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉర్సు వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సొంగ.పవిత్ర దుర్గయ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించిన పద్మాదేవేందర్‌రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముస్లిం మత పెద్దలు సయ్యద్ ఏజుదానిహుస్సేన్, కూతుబుహుస్సేన్,జాకీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్సు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే పండుగలు,ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఉర్సు వేడుకలు భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మతసామరస్యాన్ని,పరస్పర గౌరవాన్ని చాటిచెబుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉర్సు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగన్, సర్పంచులు కాశీనాథ్‌రావు, సురేష్, దశరథ్, మాజీ సర్పంచులు గురుమూర్తి, లింగారెడ్డి, మల్లేశం, శ్రీనాథ్, సంగప్ప, నాయకులు సీహెచ్. భిక్షపతి, దుర్గయ్య, పోలీస్ లక్ష్మణ్,రాము, జానకి బాలు, జెట్టిగారికృష్ణ,దత్తు,చారి,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్, సోహెల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్ మండలం వెంకటయపల్లి గ్రామంలో పోచమ్మ గుడికి దళితులు వెళ్తే అడ్డుకుని,దారిని మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

- **గ్రామ కంఠం భూమిని కబ్జా చేస్తున్న పట్టించుకోని ఎంపీడీఓ,ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి.**
- **ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినా నిందితులను అరెస్ట్ చేయని పోలీసులు.**
- **మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో దళితులపై కొనసాగుతున్న దాడుల పరంపర.**
- **నిందుతులను అరెస్ట్ చేసే వరకు ఉద్యమం చేస్తాం.**
- **గ్రామాన్ని సందర్శించి,స్థలాన్ని పరిశీలించిన కెవిపిఎస్, డి బి ఎఫ్ ప్రతినిధి బృందం.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటయపల్లి గ్రామంలో శ్రావణ మాసం బోనాల సందర్భంగా పోచమ్మ గుడికి దళితులు వెళ్లే దారిని మూసి వేసిన ఘటనపై మంగళవారం గ్రామాన్ని కెవిపిఎస్, డి బిఎఫ్ ప్రతినిధులు సందర్శించడం జరిగింది.దళితులతో సమావేశం నిర్వహించి ఘటనకు సంబందించిన విషయాలపై మాట్లాడి,దారిని ముసివేసిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడుయం అడివయ్య మాట్లాడుతూ గ్రామంలో శ్రావణ మాసం బోనాల సందర్భంగా అనేక దశబ్దాల నుండి పోచమ్మ గుడికి బోనాలు తీస్తున్నారని అన్నారు.2026 సంవత్సరం శ్రావణ మాసం బోనాలు తీయడానికి దళితులు వెళ్తుంటే లంబ మహేష్, వెంకటేష్ లు దారికి అడ్డంగా ట్రాక్టర్ను పెట్టి బోనాలు తీయకుండా అడ్డుకున్నారని అన్నారు.ఈ ఘటననను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.గ్రామ కంఠం భూమి నుండి పోచమ్మ గుడికి వెళ్ళడానికి దారి ఉందని అన్నారు.గ్రామ కంఠం భూమిని గ్రామానికి చెందిన కొద్దీ మంది కబ్జా చేస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ,పంచాయతీ కార్యదర్శి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.గ్రామ పెద్దలు కలిసి వెంకటేష్ ఇంటికి ఇదే విషయంపై మాట్లాడిదామని పిలిసి దారి గురించి మాట్లాడడానికి మీరు ఎవ్వరూరా మాల, మాదిగ లంజకొడుకులారా,మీరెంత మీ కులామెంత, మా బస్తిలో నుండి మీరు బోనాలు ఎలా తీస్తారురా అంటూ కులం పేరుతో దుశిస్తూ దాడి చేయడం జరిగిందని అన్నారు. గ్రామ పెద్దల మనుషుల సమక్షంలో అనేక దాపాలుగా చర్చలు జరిగినయని అన్నారు. సెప్టెంబర్ 10 నాడు దళితులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే అక్టోబర్ 7 నాడు పోలీస్లు కేసు పెట్టడం అనేక అనుమనలకు తవిస్తుందని అన్నారు.తూప్రాన్ ఆర్డిఓ,తహసీల్దార్,డీపీవో లకు దళితులు పిర్యాదు చేశారాని అన్నారు.డీపీవో మండల ఎంపీఓ కు గ్రామానికి వెళ్లి జాయింట్ సర్వే చేసి,రోడ్డుకు అడ్డంగా వేసిన పలకాలను తీసి వేసి దళితులకు గుడికి వెళ్ళడానికి దారి చూపాలని చెప్పిన ఎందుకు సర్వే చేయలేదని అన్నారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా, గ్రామ కంఠం భూమీలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు.మెదక్ జిల్లాలో అనేక గ్రామాలతో పాటు తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలోని అనేక గ్రామంలో పండుగల సందర్భంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు, కులవివక్షత కొనసాగుతున్నాయని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి స్వంత నియోజకవర్గం పరిధిలో దళితుల పట్ల వివక్షత కొనసాగాం దురదృష్టకరమణి అన్నారు.మెదక్ జిల్లాలో దళితులపై దాడులకు పాల్పడుతున్న వారికి గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తుంకుంట నర్సిరెడ్డి అండగా నిలబడడం సిగ్గుచేటని అన్నారు.తుంకుంట నర్సిరెడ్డికి దళితులు కావాలెనో, దళితులపై దాడులు చేస్తున్న వారు కావాలెనో తేల్చుకోవాలని సవాలు చేశారు.కాంగ్రెస్పార్టీకి చెందిన నాయకులు గ్రామాల్లో దళితులపై దాడులు చేస్తుంటే తుంకుంట నర్సిరెడ్డికి కన్పించడం లేదా అని ప్రశ్నించారు.దళితులపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ప్రేమ ఉన్న దళితులపై దాడులు చేస్తున్న వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో నమోదు అయినా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అట్రాసిటీ కేసుల్లో పక్షపాతం లేకుండా విచారణ చేయాలని డిమాండ్ చేశారు.నవంబర్ 5న తూప్రాన్ తూప్రాన్ డి.ఎస్.పి కార్యాలయం ముట్టడి. తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో దళితులపై జరుగుతున్న దాడుల్లో నమోదు అయినా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ కోనాయపల్లి నుండి తూప్రాన్ డి.ఎస్.పి కార్యాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. అప్పటికి పోలీస్లు స్పందించకుంటే నవంబర్ 11,12 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి బిఎఫ్









తూప్రాన్ డివిజన్ అధ్యక్షులు పంచమి చంద్రం,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొడ్డు రాజు, గ్రామస్తులు కె స్వామి, బి శేఖర్, కె కనకరాజు, బి నర్సిములు, నరేష్, కిషన్, శ్రీనివాస్, నర్సయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో అధికారంపై బీజేపీవి ఏగటి కలలే

- **బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే.. కాళేశ్వరం అక్రమాలపై చర్యలేవీ**
- **దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ పేరుతో 13 కోట్ల ఓట్లు తొలగించారంటూ మంత్రి పొంగులేటి విమర్శ!!!!**
- **దమ్మాయిగూడెంలో 187 మందికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..!!!**

దమ్మాయిగూడెం/నవంబర్ 3/(జన సంఘర్షణ) : దమ్మాయిగూడెం: తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు కంటున్న కలలు నెరవేరవని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. తెలంగాణలోనూ, కేంద్రంలోనూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం..!!! దమ్మాయిగూడెం గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి 187 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.



ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు ఆరోపణలు : ఎన్నికల సంఘాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..!!! తనకు అనుకూలంగా మార్చుకుందని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించిందని మంత్రి ఆరోపించారు. ఓటు హక్కును కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వమే ఓట్లను తొలగిస్తోందని విమర్శించారు. తెలంగాణ నుంచి ఢిల్లీకి ఆర్ఆర్ ట్యాక్స్ వెళ్తోందంటూ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని పేర్కొన్నారు.

కాళేశ్వరం అక్రమాలపై చర్యలేవీ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన..!! కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆధారాలతో ఫిర్యాదు చేసి ఏడాది గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని, ఒకరు కొట్టినట్లు మరొకరు ఏడ్చినట్లు నటిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.

కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుంది. : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని మంత్రి పొంగులేటి విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేసి అర్హులైన పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..!! కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ పాలేరు నియోజకవర్గ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేది లేదు కలెక్టర్.





- పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా తహసిల్దార్ చిత్తశుద్ధితో పని చేయాలి.
- రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి రీ సర్వే లక్ష్యం.
- భూముల రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదు.
- భూ సర్వే వివరాలు పరిశీలనలో నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తున్న వెల్దుర్తి తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నుఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.
- తహసిల్దార్ లో క్షేత్రస్థాయిలో ఉండాలి మీ మండలాల్లో సర్వే పై సమగ్ర అవగాహనతో ఉండాలి.
- రెవెన్యూ పరమైన అంశాలలో ప్రతి అంశాన్ని తాసిల్దార్లు బాధ్యతాయుతంగా పరిష్కరించాలి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేది లేదని పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా తహసిల్దార్ చిత్తశుద్ధితో పని చేయాలి భూముల రీ సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తాసిల్దారులను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో భూధార్, ల్యాండ్ రీ సర్వే,ధాన్యం కొనుగోలు,త్రిబుల్ ఆర్ , ప్రజావాణి పెండింగ్ సమస్యలు, సంబంధిత రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు తాసిల్దారులతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ పరమైన అంశాలలో పక్కా ప్రణాళికతో పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా ముందుకుపోతున్నామన్నారు. రెవెన్యూ సేవలలో ఆలస్యాన్ని సహించేది లేదని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. భూముల సమగ్ర రీ-సర్వే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరియు భూ రికార్డుల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను మెదక్ జిల్లాలో క్షేత్రస్థాయిలో పటిష్టంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.సర్వే లక్ష్యాలు, ప్రక్రియ, రైతులకు కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించి వారి సహకారం పొందాలని సూచించారు.భూ రీ సర్వే విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సరిహద్దుల గుర్తింపు జరపాలి. అని చెప్పారు.విధుల్లో నిర్లక్ష్యం వహించే తాసిల్దారుల దగ్గర నుండి మండల సర్వేయర్లు లేదా లైసెన్స్డ్ సర్వేయర్లపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు. ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి భూభాగానికి 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య అయిన భూదారి నెంబర్ను కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు రీ-సర్వే ఆధారంగా భూదార్ నెంబర్, ల్యాండ్ బేస్డ్ మ్యాప్ (ఎల్ బి ఎం) అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఫోర్జరీలకు తావులేకుండా పక్కాగా రికార్డులు రూపొందుతాయని స్పష్టం చేశారు. పెండింగ్ కోర్టు కేసులు – రెవెన్యూ వివాదాలు వివిధ కోర్టుల్లో మరియు ట్రిబ్యునళ్లలో పెండింగ్లో ఉన్న భూ వివాదాల కేసులకు సంబంధించి రెవెన్యూ అధికారులు తగిన రికార్డులతో కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అటవీ మరియు రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్న భూములపై జాయింట్ ఫీల్డ్ సర్వేలు నిర్వహించి, శాస్త్రీయ పద్ధతిలో సరిహద్దులను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అర్హులైన పేదలకు జీవో 59 కింద ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. క్షేత్రస్థాయి పరిశీలనను క్షుణ్ణంగా పూర్తి చేసి,ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిజమైన లబ్ధిదారుల దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లనుఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తహసీల్దార్లు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ,నిర్దేశిత గడువులోగా రీ-సర్వే మరియు రికార్డుల ప్రక్షాళన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సర్వే ద్వారా ప్రతి భూమికి భూదార్ నంబర్ కేటాయించడంతోపాటు ఎల్బీఎం ద్వారా భూముల హక్కులు, సరిహద్దులకు స్పష్టత ఏర్పడుతుందని తెలిపారు. భూములు రి సర్వే జరిగేటప్పుడు తాసిల్దార్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సర్వే టీమ్స్ సర్వే చేస్తున్న విధానాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని భూముల రీ సర్వే రైతుల సమక్షంలోనే చేపట్టే విధంగా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలనకు వెళ్ళినప్పుడు వెల్దుర్తి మండల తాసిల్దార్ సర్వే నిర్వహణ తీరు తెలియకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు.సర్వే సెటిల్మెంట్ తర్వాత భూముల క్రయ విక్రయాలు పారదర్శకంగా సాగేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది.సర్వే పూర్తయిన తర్వాత పట్టాదారు పాసుపుస్తకాలు, పహాణీ పత్రాలు మరింత సులభం అవుతాయని చెప్పారు. అంతకుముందు భూధార్ ,రీ సర్వే ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అనుభవాలను వారి మాటలలో స్వయంగా తెలుసుకున్నారు.ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం జీవో 59 కింద వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి,అనర్హుల చేతుల్లోకి ప్రభుత్వ భూములు పోకుండా జాగ్రత్త వహించాలని, నివేదికలను త్వరగా సమర్పించాలని తహసీల్దార్లను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులపై తహసీల్దార్లు తక్షణమే స్పందించాలని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రెవెన్యూ యంత్రాంగం జవాబుదారీతనంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి పెండింగ్ సమస్యలపై ప్రతిఘటన పరిష్కరించాలన్నారు, త్రిబుల్ ఆర్సమస్యలపై తాసిల్దార్లతో రివ్యూ నిర్వహించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని ప్రస్తుతం జిల్లాలో 530 సెంటర్లు ప్రారంభించాల్సి ఉండగా 280 సెంటర్స్ ప్రారంభించామన్నారు 14 సెంటర్ల నుండి 412 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంజరిగిందన్నారు.ల్యాండ్ అక్విజిషన్ లక్ష్యాలను పూర్తి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్శ్రీఅహ్మద్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్,ఆర్డీవోలు మెదక్ రమాదేవి,నర్సాపూర్ రామకృష్ణ.తూప్రాన్ బావయ్య, సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ కంటే అధిక ధరకు బియ్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

- కిలో బీపీటీ రూ.66, తెలంగాణ సోనా రూ.74, హెచ్ఎంటీ రూ.79 మించరాదు..!!!
- ప్రతి 26 కిలోల బియ్యం బస్తాపై ఎమ్మార్పీ ముద్రణ తప్పనిసరి..!!!!
- కోటగిరిలో రైస్ మిల్లర్లతో ఎమ్మార్వోలు, సివిల్ సప్లై డీటీ ప్రత్యేక సమావేశం..!!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో , నవంబర్ 3 , జన సంఘర్షణ : కోటగిరి ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే ఎక్కువ ధరకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కోటగిరి, పోతంగల్ మండలాల ఎమ్మార్వోలు గంగాధర్, సందీప్, బోధన్ సివిల్ సప్లై డీటీ హనుమంతు హెచ్చరించారు. సామాన్య ప్రజలకు న్యాయమైన ధరలకు బియ్యం అందించడంతో పాటు ధరల నియంత్రణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. మంగళవారం..!!! నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కోటగిరి, పోతంగల్ మండలాల రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులతో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బియ్యం ధరల నియంత్రణ, ఎమ్మార్పీ అమలు, వినియోగదారులకు సరసమైన ధరలకు బియ్యం అందించే అంశాలపై మిల్లర్లకు పలు సూచనలు చేశారు.

బియ్యం రకాల వారీగా ధరలు ఖరారు : ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం బీపీటీ/కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనా రకం కిలో రూ.74, హెచ్ఎంటీ/జేఎస్ఆర్ రకం కిలో రూ.79కు మించి విక్రయించరాదని తెలిపారు. ఇవే తుది వినియోగదారులకు వర్తించే గరిష్ఠ విక్రయ ధరలని పేర్కొన్నారు. నిర్ణయించిన ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బ్రాండ్ పేరుతోనో, ప్యాకింగ్ నాణ్యత పేరుతోనో..!!! ఒకే రకం బియ్యాన్ని అధిక ధరలకు విక్రయించడం అనుమతించబడదని స్పష్టం చేశారు.

ప్రతి బస్తాపై ఎమ్మార్పీ ముద్రించాలి : ప్రతి 26 కిలోల బియ్యం బస్తాపై ఎమ్మార్పీని తప్పనిసరిగా ముద్రించాలని మిల్లర్లకు సూచించారు. ప్రతి రైస్ మిల్లు, డిపో, టోకు, చిల్లర దుకాణాల వద్ద ధరల వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లుల ఆవరణలోనే రిటైల్ కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్దేశిత ధరలకు నేరుగా ప్రజలకు బియ్యం విక్రయించాలని సూచించారు. ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని తెలిపారు. బియ్యం నిల్వలను దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించడం..!!!!, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల నియంత్రణ నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో తెలుసుకునేందుకు సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ, ఎన్ఫోర్స్మెంట్, సీఐడీ, పోలీసు శాఖల సమన్వయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. వినియోగదారుల నుంచి అధిక ధరలపై ఫిర్యాదులు అందితే వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మిల్లర్ల సందేహాలు.. అధికారుల స్పందన : ఈ సమావేశంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వం నిర్దేశించిన ధరల అమలుపై పలు సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నాన్ ట్రేడింగ్ లైసెన్స్ కలిగిన వారు ఈ ధరలకు బియ్యం విక్రయించవచ్చా? ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే బియ్యానికి కూడా ఇదే ధరల నిబంధనలు వర్తిస్తాయా? ఇప్పటికే మార్కెట్లో ఉన్న పాత నిల్వలకు ఏమైనా వెసులుబాట్లు ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత కోరారు. అదేవిధంగా బియ్యం బస్తాల పరిమాణం,..!! రంగు, ఇతర నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన నిబంధనలపై కూడా వివరణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ సందేహాలను అధికారులు స్పష్టంగా నివృత్తి చేస్తే ప్రభుత్వానికి 100 శాతం సహకారం అందిస్తామని రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ పటేల్ తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వోలు, సివిల్ సప్లై డీటీ ..!!!లిసంబంధిత సందేహాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి స్పష్టమైన వివరణ అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ వినియోగదారులకు న్యాయమైన ధరలకు బియ్యం అందించేందుకు మిల్లర్లు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ! .ఎంపీడీవో చందర్ నాయక్, కోటగిరి, పోతంగల్ మండలాల రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లై శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

శంకరంపేట–ఆర్,చేగుంట పోలీస్ స్టేషన్లపై అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీలు.



- నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలి.
- డగ్స్, సైబర్ నేరాలపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలి.
- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన శంకరంపేట-ఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జబ్బుచీ, ఈ-సాక్ష్య అప్లికేషన్లలో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని,పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్, శంకరంపేట-ఆర్ ఎస్ఐ శివనందం,చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ అరిగే ధర్మతేజ



బీర్కూర్లో లబ్ధిదారురాలికి నిర్మాణ పత్రం అందజేత

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ నవంబర్3/(జన సంఘర్షణ) : బీర్కూర్ఇం దిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో మంగళవారం ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు సిద్ధంవార్ దుర్గవ్వ (భర్త పాపయ్య) నూతన ఇంటి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ భూమిపూజ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారురాలికి ఇంటి నిర్మాణ..!!! పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో..!!!! గ్రామ కార్యదర్శి గంగారం, వార్డు సభ్యులు కాజా నవాజ్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్ హనుమంతరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, శంకర్, విజయ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలి.



- అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు.
- జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మంగళవారం కమిషనర్,పౌర సరఫరాల శాఖ వారి ఆదేశాల మేరకు,మెదక్ పట్టణంలోని ఆర్వ్దీప్ సూపర్ మార్కెట్, జి.వి. సూపర్ మార్కెట్తో పాటు ఇతర బియ్యం విక్రయ దుకాణాలలో మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలని సంబంధిత వ్యాపారులకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు.ప్రభుత్వం సూచించిన గరిష్ట విక్రయ ధరలు: ధీం / ఖచీవీ బియ్యం: కిలోకు రూ.66/- =చీ= / తెలంగాణ సోనా బియ్యం: కిలోకు రూ.74/- నమీ / జీూ= బియ్యం: కిలోకు రూ.79/- పై ధరలకు మించి బియ్యం విక్రయించరాదని వ్యాపారులను హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ పి. నిత్యానందం, అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారి శ్రీ ఎం.డి. అబ్దుల్ నిస్సార్, పౌర సరఫరాల శాఖ ఇన్స్పెక్టర్ శ్రీ తాటి నర్సింలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వి బిబిజి రామ్ జి పథకం 'జలసిరి' పనుల పురోగతి. సాధించాలి.



అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత ఎంపీడీవోలను ఆదేశించారు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : కలెక్టరేట్ ప్రజావాణి హాలులో మంగళవారం జిల్లాలోని గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న జలసిరి పనులు ఫారం పాండ్ ఇంకుడు గుంతలు వ్యక్తిగత,సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం బోర్వెల్ రిఫ్రో సక్చర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,వికసిత భారత్ – గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి మిషన్ హామీ పథకం" పథకం కింద లేబర్ పని దినాలు సంబంధిత అంశాలపై డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య సంబంధిత ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పనులు మంజూరు చేసుకుని నవంబర్ 20 తేదీలోపు గ్రౌండింగ్ చేయాలని అన్నారు.జిల్లాలో 390 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు పటిష్టంగా పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో ఇటుక బట్టీల కాలుష్యంపై సమగ్ర విచారణ చేపట్టాలి!

పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లబోయిన మహేశ్ యాదవ్ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ, దుమ్ము మరియు కాలుష్యంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లబోయిన మహేశ్ యాదవ్ తెలిపారు. ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ పరిసర ప్రాంతాలకు వ్యాపిస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని, ముఖ్యంగా సమీపంలోని పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యపై సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ గారిని కలిసి అధికారికంగా ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు.ఇటుక బట్టీల నిర్వహణకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పాటిస్తున్నారా? పర్యావరణ నిబంధనలకు అనుగుణంగానిర్వహిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటి నిర్వహణ నిలిపివేయాలని కోరారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కాలుష్య సమస్యపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లబోయిన మహేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తమను ఆదుకోవాలి.

- **ఉద్యమకారులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు.**
- **తెలంగాణ ఉద్యమకారుడు పోలీస్ దేవేందర్ ఆవేదన.**



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసి సర్వస్వం కోల్పోయి,తర్వాత శాసనసభ్యులుగా,పార్లమెంట్ మెంబర్లు గా గెలుపొందిన ఒకటే మాట,మేము ఉద్యమం చేసినం కాబట్టి మీరు ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం వచ్చింది. గెలుపొందారు,త్యాగం మాది భోగం మీద? ఈ రోజు ఒక తెలంగాణ ఉద్యమ కారుడు ఆత్మహత్య చేసుకున్నాడు, ఇటువంటి ఆత్మహత్యలు పునరావృతం కావద్దు అంటే బి ఆర్ ఎస్ మరియు ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు పూర్తిగా భాద్యత వహించాలి, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు చేసి, ఉద్యమకారులతో మాట్లాడి వారికీ తగిన ప్రాధాన్యం ఇస్తాము అని తెలియజేసిన విషయం అందరికి తెలిసిందే. కాబట్టి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వెంటనే వారి డిమాండ్స్ ఏవైతే ఉన్నాయో వాటిని వీలైనంత తొందరగా నిర్ణయం తీసుకొని ఒక నెలలో ఉద్యమరులకు న్యాయం చేయకుంటే ఇటువంటి ఆత్మహత్యలకు పూర్తి బాధ్యత బి ఆర్ ఎస్, కాంగ్రెస్ వారే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఉద్యమకారుల ఫోరమ్ తరపున తీవ్ర ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాను. పోలీస్ దేవేందర్ తెలంగాణ ఉద్యమ కారుడు. ఆవేదన వ్యక్తం చేశారు.

పోడు భూములకు హక్కుల కల్పించండి

- **వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి.**
- **ఆదివాసి రక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్దం నందా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, నవంబర్ 03(జనసంఘర్షణ): చర్ల మండలంలో ఆదివాసి రక్షణ సంఘం నాయకత్వం, పలు మారు మూల అటవీ గ్రామాలు అయిన కొండేవాయి,కోర్కట్పాడు, రాళ్ళాపురం వంటి పలు గ్రామాలలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో ఆదివాసి రక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్దం నంద పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మూల ఆదివాసులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు, మూల ఆదివాసులను ఎస్టి లు కాదు అని అంటూ కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపివేయడం భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు, బ్రతుకుతెరువు అయిన పోడు భూమిని ఆదివాసీల నుండి లాక్కోవాలని చూడడం ఇక్కడి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నించడం మానుకోవాలని తెలిపారు, ఫారెస్ట్ అధికారులు ఆదివాసీల పట్ల వారి పోడు భూముల పట్ల దురుసుగా వ్యవహరించే పద్ధతిని మానుకోవాలని కోరారు లేకపోతే పోరాటం తప్పనిసరీ పరిస్థితి ఉంటుంది. అన్నారు ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసి రక్షణ సంఘం నిరంతరం ప్రజాస్వామ్య బద్దంగా ఉద్యమిస్తుందని తెలిపారు మనకోసం జరిగే ఈ ఉద్యమంలో ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ తప్పకుండా పాల్గొనాలని, ఐకమత్యంతో మన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో భారత్, ఇడిమి, కోసి తదితరులు పాల్గొన్నారు.

ఏన్నెండేళ్లి బాలుడి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- **లైంగిక దాడి అనంతరం బాలుడిని హత్య చేసినట్లు నిర్ధారణ.. సాక్ష్యాల తారుమారు కేసులో మరో ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష.**
- **బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని జిల్లా న్యాయసేవా సంస్థకు సిఫార్సు66**
- **నిజామాబాద్ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి దారావత్ దుర్గా ప్రసాద్ సంచలన తీర్పు..!!!**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో , నవంబర్ 3 , జన సంఘర్షణ : నిజామాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన పన్నెండేళ్ల బాలుడి హత్య కేసులో నిందితుడు బండి నరేందర్‌కు నిజామాబాద్ పోక్సో కోర్టు జీవిత ఖైదు విధించింది. బాలుడిపై లైంగిక దాడికి పాల్పడి, అనంతరం హత్య చేసినట్లు నేరం రుజువు కావడంతో ప్రత్యేక న్యాయమూర్తి దారావత్ దుర్గా ప్రసాద్ మంగళవారం ఈ తీర్పు వెలువరించారు. అంతేకాకుండా సాక్ష్యాలను తారుమారు చేసిన నేరానికి మరో ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు.

కోర్టులో నేరం రుజువు.. రెండు శిక్షలు : కోర్టు తీర్పు ప్రకారం హత్య నేరానికి జీవిత ఖైదు, సాక్ష్యాలను తారుమారు చేసిన నేరానికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. రెండు నేరాలకు రూ. 10 వేల చొప్పున జరిమానా కూడా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల చొప్పున సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి ఆదేశించారు. రెండు శిక్షలను ఏకకాలంలో అనుభవించాలని తీర్పులో స్పష్టం చేశారు.

మేకల విక్రయ నగదుతో మొదలైన పరిచయం : కేసు వివరాల ప్రకారం...!!!. బాల్కొండ మండల కేంద్రంలోని పోచమ్మ గల్లికి చెందిన బండి నరేందర్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి తిరిగి స్వగ్రామానికి వచ్చాడు. నాగపూర్ గ్రామానికి చెందిన దశరథ్ మేకలు మేపుతూ జీవనం సాగించేవాడు. మేకల విక్రయం ద్వారా వచ్చిన రూ.23,800 నగదు నరేందర్ వద్ద ఉండటంతో, ఆ మొత్తాన్ని తన అక్కకు అందజేయాలని దశరథ్ కోరాడు. ఈ క్రమంలో..!!! 2024 సెప్టెంబర్ 11న ద్విచక్ర వాహనంపై వెళ్లిన నరేందర్.. దశరథ్ అక్కను కలిసి, మేకలు కొనుగోలు చేసినవారు ఇంకా డబ్బులు చెల్లించలేదని, వచ్చిన వెంటనే అందజేస్తానని చెప్పాడు. అనంతరం గణపతి ఉత్సవాలు చూపిస్తానంటూ ఆమె పన్నెండేళ్ల కుమారుడిని వెంట తీసుకెళ్లాడు.

బాలుడిపై దాడి చేసి హత్య : బాలుడిని తొలుత కురుమ సంఘం గణపతి మండపం వద్ద కొంతసేపు ఉంచి, అక్కడి నుంచి బాల్కొండ మండల శివారులోని ఖిల్లా గుట్ట కమాన్ ప్రాంతానికి తీసుకెళ్లినట్లు ప్రాసిక్యూషన్ వివరించింది. అక్కడ బాలుడిపై లైంగిక దాడికి పాల్పడగా, బాలుడు ప్రతిఘటించడంతో బండరాయితో తలపై కొట్టి హత్య చేసినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఈ నేరానికి సంబంధించిన అభియోగాలను విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సాక్ష్యాధారాలతో నిరూపించడంతో న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది.

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం : కన్నబిడ్డను కోల్పోయిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల పరిహారం అందించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థకు ప్రత్యేక న్యాయమూర్తి దారావత్ దుర్గా ప్రసాద్ సిఫార్సు చేశారు. ఈ కేసులో బాల్కొండ పోలీస్ సర్కిల్ తరఫున..!! అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ఏనుగు రవీందర్ రెడ్డి రూ.50 వేల విరాళం

దేశాయిపేట్ గ్రామ అభివృద్ధి, చారిత్రక మహనీయుల గౌరవానికి తనవంతు సహకారం..!!!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3 (జన సంఘర్షణ): దేశాయిపేట్ గ్రామంలో..!! ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో చేపట్టిన కార్యక్రమానికి ఆయన తనవంతు సహకారం ప్రకటించి విరాళాన్ని అందించడం గ్రామస్థుల్లో ఆనందం వ్యక్తం చేసింది. మహనీయుల.!!!! చరిత్రను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు వారి ఆశయాలు, సేవలను గుర్తుచేసేలా విగ్రహాల ఏర్పాటు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఏర్పాటుకు అవసరమైన సహకారం అందిస్తున్న దాతలకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో..!! గ్రామ మాజీ ఎంపీపీ బోనకర్ ప్రకాష్, ఉపసర్పంచ్ పండరి గౌడ్, జంగం బసప్ప, కృష్ణమూర్తి, పోశయ్య, అఖిల్ సెట్, జయ వినయ్, డిటేట్ రామస్వామి, గాండ్ల శీను తదితరులు పాల్గొని ఏనుగు రవీందర్ రెడ్డి అందించిన రూ.50 వేల విరాళాన్ని స్వీకరించారు. గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమం..!!! విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

పోడు భూములకు హక్కుల కల్పించండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, నవంబర్ 03(జనసంఘర్షణ): చర్ల మండలంలో ఆదివాసి రక్షణ సంఘం నాయకత్వం, పలు మారు మూల అటవీ గ్రామాలు అయిన కొండేవాయి,కోర్కట్పాడు, రాళ్ళాపురం వంటి పలు గ్రామాలలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో ఆదివాసి రక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్దం నంద పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మూల ఆదివాసులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు, మూల ఆదివాసులను ఎస్టి లు కాదు అని అంటూ కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపివేయడం భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు, బ్రతుకుతెరువు అయిన పోడు భూమిని ఆదివాసీల నుండి లాక్కోవాలని చూడడం ఇక్కడి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నించడం మానుకోవాలని తెలిపారు, ఫారెస్ట్ అధికారులు ఆదివాసీల పట్ల వారి పోడు భూముల పట్ల దురుసుగా వ్యవహరించే పద్ధతిని మానుకోవాలని కోరారు లేకపోతే పోరాటం తప్పనిసరీ పరిస్థితి ఉంటుంది. అన్నారు ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసి రక్షణ సంఘం నిరంతరం ప్రజాస్వామ్య బద్దంగా ఉద్యమిస్తుందని తెలిపారు మనకోసం జరిగే ఈ ఉద్యమంలో ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ తప్పకుండా పాల్గొనాలని, ఐకమత్యంతో మన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో భారత్, ఇడిమి, కోసి తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని పంటల ఎంపిక చేసుకోవాలి.. రైతులకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచన!!లి



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3/(జన సంఘర్షణ): యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. యాసంగి సీజన్‌లో..!! నీటి వనరులపై ఒత్తిడి పెరగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నీటి లభ్యత, భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులను బట్టి అనువైన ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వరి సాగుపై మాత్రమే .!! ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల వైవిధ్యానికి అవకాశం కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు..!! వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని యాసంగి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు.

కామారెడ్డి మున్సిపాలిటీలో ఆరోపణలపై సమగ్ర విచారణకు కలెక్టర్ ఆదేశం

అక్రమ వసూళ్లు, అవకతవకల ఆరోపణలపై పూర్తిస్థాయి దర్యాప్తు.. గడువులోగా నివేదిక సమర్పించాలని ఆదేశాలు!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3 (జన సంఘర్షణ): కామారెడ్డి మున్సిపాలిటీలో..!!! చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ వసూళ్లు, వివిధ అవకతవకల వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పందించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ !!లిపరిధిలో జరుగుతున్నట్లు వెల్లడైన అక్రమ వసూళ్లు, పాలనా పరమైన అవకతవకలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. విచారణలో అన్ని వివరాలను సేకరించి, వాస్తవాలను నిర్ధారించాలని స్పష్టం చేశారు. ప్రజలకు అందించాల్సిన మున్సిపల్ సేవల్లో పారదర్శకత..!!, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఆరోపణలకు సంబంధించిన అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిర్ణీత గడువులోగా నివేదిక అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో..!! మున్సిపాలిటీలోని ఆరోపణలపై జరగనున్న విచారణపై పట్టణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

కామారెడ్డిలో బియ్యం దుకాణాలపై అధికారుల తనిఖీలు.. రెండు సంస్థలపై కేసులు

బియ్యం ప్యాకెట్లపై సరైన వివరాలు లేకపోవడంతో చర్యలు.. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరిక



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3/ (జన సంఘర్షణ): కామారెడ్డి పట్టణంలో బియ్యం విక్రయ దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బియ్యం ప్యాకెట్లపై తప్పనిసరిగా ఉండాల్సిన వివరాలు ముద్రించకపోవడాన్ని గుర్తించిన అధికారులు రెండు సంస్థలపై కేసులు నమోదు చేశారు. వినియోగదారులకు..!! నాణ్యమైన బియ్యాన్ని నిర్ణీత ధరలకు విక్రయించడంతో పాటు, ప్యాకెట్లపై బియ్యం రకం, బరువు, గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పీ) తదితర వివరాలు స్పష్టంగా ముద్రించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్..!!! వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయించినా, వినియోగదారులను మోసం చేసే విధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బియ్యం వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని..!!!, విక్రయాల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రజల నుంచి అధిక ధరల వసూళ్లకు సంబంధించిన ఫిర్యాదులు వస్తే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు బియ్యం..!! కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్‌పై ముద్రించిన ధర, బరువు, ఇతర వివరాలను పరిశీలించి కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు.

బియ్యం అక్రమ దందాపై ఉక్కుపాదం.. 18 వ్యాపార సంస్థలపై టాస్క్‌ఫోర్స్ దాడులు.

- **బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు.. 11 ఎఫ్ఐఆర్‌లు నమోదు..!!!**
- **25 కిలోల బస్తాపై 26 కిలోలుగా తప్పుడు లేబుళ్లు. అధిక ధరలకు విక్రయాలు, లైసెన్సులు లేకుండానే వ్యాపారాలు.**

హైదరాబాద్, నవంబర్ 3 (జన సంఘర్షణ): బియ్యం ధరల...!! నియంత్రణతో పాటు అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలను ముమ్మరం చేసింది. బియ్యం వ్యాపారంలో అక్రమాలకు పాల్పడుతున్న సంస్థలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు కొరడా ఝళిపిస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో అధికారులు మెరుపు దాడులు నిర్వహించి పలు అక్రమాలను గుర్తించారు.

తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన అక్రమాలు : బియ్యం విక్రయాల్లో వినియోగదారులను మోసం చేసే విధంగా తప్పుడు లేబుళ్లు ముద్రిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. ముఖ్యంగా 25 కిలోల బియ్యం బస్తాలపై 26 కిలోలుగా లేబుళ్లు ముద్రించడం, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలు బయటపడ్డాయి. అంతేకాకుండా అవసరమైన లైసెన్సులు..!!! లేకుండానే కొన్ని సంస్థలు బియ్యం వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

18 సంస్థలపై దాడులు.. 11 ఎఫ్ఐఆర్‌లు : హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలో మొత్తం 18 వ్యాపార సంస్థలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించగా, నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 11 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునేలా పౌర సరఫరాల శాఖ చర్యలు చేపట్టింది. నేర తీవ్రతను బట్టి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే నిబంధనలు వర్తించే కేసులు నమోదు చేసినట్లు వెల్లడైంది.



వ్యాపారులకు అధికారుల హెచ్చరిక : బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్యాకెట్లపై సరైన బరువు, ధర, ఇతర వివరాలను ముద్రించాలని, లైసెన్సులు లేకుండా వ్యాపారాలు నిర్వహించరాదని హెచ్చరిస్తున్నారు. వినియోగదారులను మోసం చేస్తూ అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. బియ్యం ధరలను అదుపులో..!!! ఉంచడంతో పాటు అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు కొనసాగనున్న నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.

మల్లాపూర్‌లో ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ పనులు ప్రారంభం



పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన సర్పంచ్ అమృత్వర్ శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి ప్రమోద్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/, నవంబర్ 3 (జన సంఘర్షణ): రైతుల సంక్షేమం, నీటి వనరుల సంరక్షణే లక్ష్యంగా డోంగ్లీ మండలం మల్లాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ (వ్యవసాయ క్షేత్ర చెరువు) పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అమృత్వర్..!!! శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి ప్రమోద్ ప్రారంభమైన పనులను స్వయంగా పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. ఫామ్ పాండ్ల నిర్మాణం..!!! ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు, రైతుల వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల..!!! కల్పనతో పాటు రైతులకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అమృత్వర్ శ్రీకాంత్ మాట్లాడుతూ....!!! గ్రామ అభివృద్ధే మా లక్ష్యం.. ప్రజా సంక్షేమమే మా ధ్యేయం! అనే నినాదంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రమోద్‌తో పాటు సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసిన సర్పంచ్ అమృత్వర్ శ్రీకాంత్

పెయింటింగ్ పనుల పరిశీలన.. రికార్డులను తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్న సర్పంచ్..!!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/, నవంబర్ 3 (జన సంఘర్షణ): గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, చిన్నారులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ మల్లాపూర్ గ్రామ సర్పంచ్ అమృత్వర్ శ్రీకాంత్ మంగళవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో..!!! కొనసాగుతున్న పెయింటింగ్ పనులను అంగన్వాడీ టీచర్, ఆయమ్మతో కలిసి పరిశీలించారు. పనుల వివరాలను అడిగి తెలుసుకుని కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి..!!! సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేసి, వాటిలో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతకం చేశారు. కేంద్రం నిర్వహణ, చిన్నారులకు అందుతున్న సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమృత్వర్ శ్రీకాంత్ మాట్లాడుతూ....!! గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి, చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. చిన్నారుల సంక్షేమం, వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యం..!!!. గ్రామ అభివృద్ధే ధ్యేయం అనే సంకల్పంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ..!!!లిఅంగన్వాడీ టీచర్, ఆయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గోమాతల ఆకలి తీర్చేందుకు దాతృత్వం.. గోశాలలకు 1,100 గడ్డిమోపుల పంపిణీ.

మూగజీవాల సేవే మానవత్వానికి నిదర్శనం -- శ్రీ వల్లెపల్లి శ్రీనివాసరావు యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం!!



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3/(జన సంఘర్షణ) : కోటగిరి:!! మూగజీవాల పట్ల ప్రేమ, గోమాతల సంరక్షణ పట్ల అంకితభావం ఉంటే సేవకు హద్దులు ఉండవని శ్రీ వల్లెపల్లి శ్రీనివాసరావు నిరూపించారు. గోశాలల్లో ఆశ్రయం పొందుతున్న పశువుల ఆకలి తీర్చాలనే మంచి సంకల్పంతో శ్రీ వల్లెపల్లి శ్రీనివాసరావు యువసేన ఆధ్వర్యంలో 1,100 గడ్డిమోపులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లోని నాగారం గోశాలకు..!!!! 750 గడ్డిమోపులు, బోధన్‌లోని ఏకచక్రేశ్వర గోశాలకు 350 గడ్డిమోపులను అందజేశారు. రెండు గోశాలలకు కలిపి మొత్తం 1,100 గడ్డిమోపులను పంపించి మూగజీవాల ఆహార అవసరాలకు తన వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా శ్రీ వల్లెపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ...!!!. గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నోరులేని మూగజీవాలకు ఆహారం అందించడం ఎంతో గొప్ప సేవ అని పేర్కొన్నారు. మనుషుల అవసరాలను గుర్తించి సహాయం చేయడంతో పాటు, తమ బాధను చెప్పుకోలేని మూగజీవాల ఆకలిని కూడా గుర్తించాలని అన్నారు. గోశాలల్లో ఉన్న పశువులకు అవసరమైన పశుగ్రాసం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలు..!!! కేవలం ప్రచారం కోసం కాకుండా, అవసరంలో ఉన్నవారికి నిజమైన సహాయం అందించేలా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనూ గోసంరక్షణతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మొత్తంగా 1,100 గడ్డిమోపుల పంపిణీ ద్వారా గోశాలలకు అండగా నిలవడం పలువురి..!!! ప్రశంసలు అందుకుంది. మూగజీవాల పట్ల ప్రేమను చాటుతూ చేపట్టిన ఈ కార్యక్రమం సేవాభావానికి మంచి ఉదాహరణగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వల్లెపల్లి శ్రీనివాసరావు,. విజయ పటేల్. బిజెపి గాండ్ల శీను., చిన్న అరవింద్, నజీర్, సమీర్, అంబటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఏక్తా దివస్ పరేడ్‌లో కామారెడ్డి జిల్లా బృందం



గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో 19 మంది సభ్యుల భాగస్వామ్యం!!

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3/(జన సంఘర్షణ): జాతీయ ఐక్యతా భావాన్ని చాటిచెప్పే ఏక్తా దివస్ పరేడ్‌లో కామారెడ్డి జిల్లాకు చెందిన బృందం పాల్గొని జిల్లా ఖ్యాతిని చాటింది. గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ పరేడ్‌లో కామారెడ్డి జిల్లాకు చెందిన 19 మంది సభ్యులు పాల్గొన్నారు. దేశ ఐక్యత..!, సమగ్రత, సమైక్యతకు ప్రతీకగా నిర్వహించిన ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో జిల్లా బృందానికి భాగస్వామ్యం లభించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా బృంద సభ్యులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను కలిసి తమకు లభించిన అవకాశానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి వేడుకల్లో..!! పాల్గొని జిల్లాకు గుర్తింపు తీసుకురావడం పట్ల బృంద సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం యువతలో జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను మరింత పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

హైదరాబాద్ శివారులో నకిలీ నోట్ల భారీ దందా.. రూ.6.7 కోట్ల కరెన్సీ స్వాధీనం

- **పోలీసులు, ఎస్ఓటీ సంయుక్త ఆపరేషన్‌లో పట్టుబడిన నకిలీ నోట్లు.. నలుగురు నిందితుల అరెస్ట్..!!!**
- **నకిలీ నోట్ల తయారీ ఎక్కడ? సరఫరా వెనుక ఎవరున్నారు? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు..!!!**



హైదరాబాద్, నవంబర్ 3 (జన సంఘర్షణ): హైదరాబాద్ నగర శివారులో భారీ మొత్తంలో నకిలీ కరెన్సీ....!! పట్టుబడటం కలకలం రేపింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో రూ.6.7 కోట్ల ముఖ విలువ కలిగిన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

రహస్య సమాచారంతో రంగంలోకి పోలీసులు : విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు, ఎస్ఓటీ బృందాలు అప్రమత్తమయ్యాయి. అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేయగా భారీ మొత్తంలో నకిలీ నోట్లు బయటపడినట్లు సమాచారం.

వాహనం, మొబైల్ ఫోన్లు స్వాధీనం : నిందితుల నుంచి రూ.6.7 కోట్ల ముఖ విలువ కలిగిన నకిలీ కరెన్సీతో ...పాటు వాహనం,....!! మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నకిలీ నోట్ల వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నకిలీ నోట్ల వెనుక అసలు సూత్రధారులు ఎవరు : నకిలీ నోట్లను ఎక్కడ ముద్రించారు? వాటి తయారీ వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులు ఎవరు? ఈ కరెన్సీని మార్కెట్‌లో చలామణి చేసేందుకు ఎవరికి సరఫరా చేయాలనుకున్నారు? అనే కీలక అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. నలుగురు నిందితుల అరెస్టుతో ఈ!! వ్యవహారంలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. భారీ మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడటంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

వర్ని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన పోచారం శ్రీనివాసరెడ్డి



రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా.. వైద్య సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతుల కల్పనపై అధికారులతో చర్చ!!

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3 (జన సంఘర్షణ): ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం వర్ని మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స..!! పొందుతున్న రోగులను స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సదుపాయాలపై రోగులతో మాట్లాడి వివరాలు సేకరించారు. రోగులకు మెరుగైన వైద్యం అందుతున్న తీరుపై వైద్యులను ఆరా తీశారు.

వైద్య సిబ్బంది, పరికరాలపై అధికారులతో చర్చ : అనంతరం డీసీహెచ్ఓ శ్రీనివాస్ ప్రసాద్‌తో మాట్లాడి ఆసుపత్రిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. అదనంగా అవసరమైన వైద్య సిబ్బంది నియామకం, ఆసుపత్రికి రావాల్సిన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద,..!!! మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పోచారం శ్రీనివాసరెడ్డి వైద్య అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.ఁప్రజలకు మెరుగైన వైద్య సేవలు..!! అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

కుందాపూర్ ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

- **కబ్జాకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.. అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి!!**
- **సర్వే నంబర్ల వారీగా భూములు, చెరువుల ఆక్రమణలపై తహసీల్దార్‌కు సర్పంచ్ గొంతి సాయిలు ఫిర్యాదు..!!**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో । నవంబర్ 3 । జన సంఘర్షణ : గ్రామ పరిధిలో..!!!! కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు, చెరువులను తక్షణమే గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, వాటిని అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేయాలని కుందాపూర్ గ్రామ సర్పంచ్ గొంతి సాయిలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం గ్రామ ప్రజల తరఫున ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం రుద్రూర్ మండల రెవెన్యూ..!!! కార్యాలయంలో తహసీల్దార్ సురేందర్ నాయక్‌ను కలిసి ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ రికార్డుల ఆధారంగా సమగ్ర సర్వే నిర్వహించి ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి, వాటికి హద్దులు నిర్ణయించాలని కోరారు. సర్వే నంబర్ల వారీగా భూముల వివరాలు కుందాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 219లో ఉన్న సుమారు 12 ఎకరాల ఊర చెరువు కబ్జాకు గురైందని సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చెరువును సర్వే చేసి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు. అలాగే సర్వే నంబర్ 103లో ఉన్న 28 ఎకరాల 15 గుంటల..!!! పత్తరకుంట భూములను ఆక్రమణల నుంచి విముక్తి చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామంలోని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్వే నంబర్లు...!!! 141, 142, 143లో అన్యాక్రాంతమైనట్లు ఆరోపిస్తున్న 12 ఎకరాల గైనిగుట్ట భూములను గుర్తించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా సర్వే నంబర్ 309లో సుమారు 12 ఎకరాల..!!! భూమిని గతంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన నేపథ్యంలో, ఆ భూములు పేదలకే దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కబ్జాలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన ప్రభుత్వ భూములు, చెరువులను ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే వాటిని ప్రభుత్వానికి అప్పగించాలని సర్పంచ్ గొంతి సాయిలు కోరారు. రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ రికార్డుల ప్రకారం విచారణ జరిపి ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు..!!! పేద ప్రజలకు చెందాల్సినవని, వాటిని పరిరక్షించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కుందాపూర్..!! గ్రామంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ, అర్హులైన పేదలకు న్యాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు.



ఏసీబీ వలలో సదాశివపేట మండల వ్యవసాయ అధికారి.. రూ.20 వేల లంచం తీసుకుంటూ పట్టుబాటు

- **ఎరువుల వ్యాపారానికి ఆటంకాలు కలిగించకుండా ఉండేందుకు రూ.30 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు**
- **ఇప్పటికే రూ.10 వేలు స్వీకరణ.. మిగిలిన రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారుల దాడి!!**



సంగారెడ్డి జిల్లా/నవంబర్ 3/ (జన సంఘర్షణ): ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిరంతరం దాడులు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు ప్రభుత్వ ఉద్యోగుల తీరు మారడం లేదు. లంచం తీసుకుంటూ అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల వ్యవసాయ అధికారి జి. రమేష్ ఏసీబీ వలకు చిక్కారు.

రూ.30 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు : ఏసీబీ..!! అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడి అల్లుడు నిర్వహిస్తున్న ఎరువుల వ్యాపారానికి ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా ఉండేందుకు వ్యవసాయ అధికారి జి. రమేష్ మొత్తం రూ.30 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా గతంలోనే రూ.10 వేలు తీసుకున్నట్లు సమాచారం.

మిగిలిన నగదు తీసుకుంటుండగా పట్టివేత : మంగళవారం మిగిలిన రూ.20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి వ్యవసాయ అధికారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు జి. రమేష్‌ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

అవినీతిపై ఏసీబీ నిఘా : ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకమైన పాలన అందించాల్సిన అధికారులు లంచాలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు పలువురు అవినీతి ఆరోపణలపై ఏసీబీకి పట్టుబడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిర్మూలనపై మరింత పర్యవేక్షణ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ !!!లిచేస్తే భయపడకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ చర్యలు సూచిస్తున్నాయి.

తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్--6 ప్రోగ్రాం ఆఫీసర్‌గా డాక్టర్ ఎస్. నారాయణ నియామకం

నియామక ఉత్తర్వులు అందజేసిన ఉపకులపతి ప్రొఫెసర్ టీ. యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి..!!



భిక్కనూరు, నవంబర్ 3 (జన సంఘర్షణ): తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం (భిక్కనూరు)లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్--6 ప్రోగ్రాం ఆఫీసర్‌గా డాక్టర్ ఎస్. నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టీ. యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి చేతుల మీదుగా ఆయన నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. నారాయణ మాట్లాడుతూ...!!!. తనపై నమ్మకం ఉంచి ఎన్ఎస్ఎస్ యూనిట్--6 ప్రోగ్రాం ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగించిన ఉపకులపతి ప్రొఫెసర్ టీ. యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ సేవా పథకం..!! ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులను వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ ఎన్ఎస్ఎస్ ఆశయాలు, లక్ష్యాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించడమే లక్ష్యం : విద్యార్థులు..!!! విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యతను కూడా కలిగి ఉండాలని, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తానని డాక్టర్ నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో..!! విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ, తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఎస్. నారాయణకు పలువురు అభినందనలు తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ దుర్మరణం.. రోడ్డు ప్రమాదంలో విషాదం

రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీ.. ఘటనాస్థలంలోనే మల్లేశ్వరి మృతి!!



నిజామాబాద్ ఉమ్మడి, జిల్లా బ్యూరో/నవంబర్ 3/(జన సంఘర్షణ) : రోడ్డు ప్రమాదం ఓ మహిళ ప్రాణాలను బలిగొంది. నవీపేట్ మండలం గాంధీనగర్‌కు చెందిన మల్లేశ్వరి (42) ట్రాక్టర్ ఢీకొని మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. నవీపేట్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం...!!. మల్లేశ్వరి రోడ్డు దాటుతున్న సమయంలో జన్నెపల్లి వైపు నుంచి వస్తున్న ట్రాక్టర్ వేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం...!!! అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ ఘటనతో గాంధీనగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదాల పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వేగ నియంత్రణ పాటిస్తూ ప్రయాణించాలని స్థానికులు సూచిస్తున్నారు.


బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, నవంబర్ 03(జనసంఘర్షణ): చర్ల మండల కుర్నపల్లి గ్రామ పంచాయతీలో కుర్నపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు కన్నారావు, బాలకృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా నియోజకవర్గం ఇన్చార్జి రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ హాజరైనారు, ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాని అభివృద్ధి చేశారు అదేవిధంగా మోసపూరిత హామీలు 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తాము అని గద్దె నిక్కి ఇప్పటికీ 3 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఒక్క హామికుడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలి అని దుయ్యబట్టారు అదేవిధంగా ఈ రాష్ట్రంలో అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయింది అని కెసిఆర్ నిరంతరం రైతుల అభివృద్ధి కోసం గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసారు రైతులకు 24 గంటలు కరెంటు రైతు బంధు రైతు బీమా గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి వెంటనే రైతు బంధు ఇచ్చిన గొప్ప నాయకుడు బీద వారికి ఆసరా పెన్షన్లు కళ్యాణ్ లక్ష్మి కెసిఆర్ కిట్టు ఇంటింటికీ మంచినీళ్లు ఇలా అనేక పధకాలు పెట్టి ప్రజలకి సహకరించారు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతతో పరిపాలన జరుగుతుంది. రాబోయే ఎన్నికల్లో మన కెసిఆర్ గెలిపించుకోవాలని తెలియజేసారు. కుర్నపల్లి యువ నాయకులు కన్నారావ్ బాలకృష్ణ మాట్లాడుతూ, ఈ మా గిరిజన గ్రామాల్లో రెండు పంటలు పండటానికి కారకుడు కెసిఆర్ అని ఈరోజు మా ప్రాంతానికి 3 ఫేస్ కరెంట్ ఇచ్చి ఎన్నిలో వంటి విపత్కర పరిస్థితులను కూడా ధైర్యంగా ఎదుర్కొనేలా చేసి మా ప్రాంత రైతులను రాజును చేశారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గొర్ల రాజబాబు, పంజ రాజు, కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయి, తుర్రం రాజు, నాగరాజు,కాక గణేష్,కాక నరసింహారావు, నక్కరాజు, పార్టీ యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో జూదం, పేకాట నిర్మూలనకు నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు

- **24 గంటల పాటు జూద నిర్వాహకులపై పోలీసుల నిఘా!!**
- **జూద స్థావరాలపై ఆకస్మిక దాడులు.. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరిక!!**




నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, నవంబర్ 3, జన సంఘర్షణ) కామారెడ్డి : జిల్లాలో జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జూదం, పేకాట నిర్మూలన కోసం నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లాలో జూద కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులు..!!!, నిర్వాహకులపై 24 గంటల పాటు పోలీసుల నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఆకస్మిక దాడులు నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. **జూదానికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు :** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..!! జూదానికి బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, కుటుంబాలను రోడ్డున పడేయవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. జూదం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా కుటుంబాల్లో సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని సూచించారు. జూదం, పేకాట నిర్వహించే వారితో పాటు!! వాటికి పాల్పడే వ్యక్తులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. జూదం, పేకాట వంటి అసాంఘిక..!! కార్యకలాపాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ప్రజలకు సూచించారు.

మాధవ్ నగర్ ఆర్ఓబీకి రూ.101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు

- **రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అదనపు నిధుల మంజూరుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ నిరంతర పోరాటం ఫలితం..!!!**
- **రూ.93.12 కోట్ల నుంచి రూ.101.80 కోట్లకు పెరిగిన ప్రాజెక్టు వ్యయం..!!!**
- **జీఓఆర్టీ నంబర్ 568 జారీ.. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీ విజ్ఞప్తి..!!!**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, నవంబర్ 3, జన సంఘర్షణ నిజామాబాద్ : నిజామాబాద్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మాధవ్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిచ్‌పల్లి--నిజామాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ నంబర్ 193 వద్ద నాలుగు వరుసల ఆర్ఓబీ నిర్మాణానికి రూ.101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ నవంబర్ 2, 2026న జీఓఆర్టీ నంబర్ 568 జారీ చేసింది. గతంలో రూ.93.12 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయాన్ని రూ.101.80 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు..!!!! జారీ చేయడంతో అదనపు నిధుల మంజూరుకు మార్గం సుగమమైంది. గత రెండేళ్లుగా అదనపు నిధులు, సవరించిన అంచనాలకు సంబంధించిన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో నిర్మాణ పనులు ఆశించిన వేగంతో సాగలేదు. **ఎంపీ నిరంతర ప్రయత్నాలు.. ప్రజా నిరసనతో కదిలిన ప్రభుత్వం :** మాధవ్ నగర్ ఆర్ఓబీకి అదనపు నిధులు మంజూరు చేయించాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు విజ్ఞప్తులు చేశారు. గతంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి అదనపు నిధుల అవసరాన్ని వివరించారు. మంత్రి స్పందించి సంబంధిత ఫైల్‌ను క్లియర్ చేసి ఆర్థిక శాఖకు పంపించారు. అయితే ఆర్థిక శాఖలో రెండేళ్లుగా ఫైల్ పెండింగ్‌లో ఉండటంతో సమస్య పరిష్కారం కోసం ఎంపీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అక్టోబర్ 27న మాధవ్ నగర్ ఆర్ఓబీ వద్ద ఎంపీ అర్వింద్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు...!!!! ఈ సందర్భంగా ఆర్ఓబీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ స్వయంగా భిక్షాటన కార్యక్రమం నిర్వహించి ప్రజలు, నాయకులు, వాహనదారుల నుంచి విరాళాలు సేకరించారు. ప్రజా సమస్య పరిష్కారం కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తాననే సందేశాన్ని ఈ వినూత్న నిరసన ద్వారా తెలియజేశారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER, NIZAMABAD.
(Present: Sri. P Ashok., M.Sc.,M.Ed.)

Rc.No.4429/A4/2014-26 Date: 22-09-2026

Sub:- School Education – Private Unaided – Admission of children of Journalists of Print & Electronic Media – 75% Fee concession during the year 2026 – 2027 – Orders issued.

Ref:- Representation of Nizamabad Press Club Dt:17.09.2026.

-::O::-

In view of the request made vide reference cited, all the Secretary & Correspondents of Unaided Private Schools in the District are instructed to permit and allow 75% fee concession for the year 2026 - 2027 to the children of working Journalist in Electronic and Print Media in Nizamabad District as per the accreditations issued by the Collector & District Magistrate, Nizamabad.

The Receipt of these proceedings should be acknowledged.

for 22/9/26
District Educational Officer,
Nizamabad.

To
All the Secretary & Correspondent of Unaided Private Schools in the District
Copy to all the Mandal Educational officers in the District.
Copy to Nizamabad Press Club, Yellammagutta, Nizamabad.
Copy submitted to the Collector & District Magistrate, Nizamabad for favour of kind information.

ఉప ముఖ్యమంత్రితో భేటీ.. అదనపు నిధులపై విజ్ఞప్తి : అనంతరం అక్టోబర్ 29న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎంపీ అర్వింద్ కలిసి మాధవ్ నగర్ ఆర్ఓబీకి అవసరమైన రూ.8.68 కోట్ల అదనపు నిధులకు ఆర్థిక, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ వెల్లడించారు. అక్టోబర్ 31న నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన..!!! జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో కూడా మాధవ్ నగర్, అర్సపల్లి ఆర్ఓబీ నిర్మాణాల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నిస్తూ నిర్దేశిత మైలురాళ్ల ప్రకారం నిర్మాణాలను వేగవంతం చేయాలని, రానున్న నాలుగైదు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ వరుస ప్రయత్నాలు, రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన..!! చర్చలు, ప్రజా నిరసనల నేపథ్యంలో నవంబర్ 2న సవరించిన పరిపాలనా అనుమతులు జారీ కావడం సంతోషకరమైన పరిణామమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. ఈ విషయంలో సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. **ఆర్ఓబీ పూర్తయితే ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం :** మాధవ్ నగర్ ఆర్ఓబీ నిర్మాణం పూర్తయితే నిజామాబాద్ నగరంతో పాటు డిచ్‌పల్లి, పరిసర గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర వైద్య సేవల కోసం ప్రయాణించే వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు..!!! చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ఇకపై ఎలాంటి జాప్యం చేయకుండా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఆర్ఓబీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరారు.

ప్రతి పౌరుడు విద్యుత్తును ఆదా చేయాలి.



ప్రతీ పౌరుడువిద్యుత్తును ఆదా చేయాలని విద్యుత్ అది మన బాధ్యతని జిల్లా విద్యుత్ శాఖ అధికారి నారాయణ నాయక్ వెల్లడించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మెదక్ పట్టణ ములోని ఎస్ సీ కార్యాలయం వద్ద విద్యుత్ వినియోగదారుల దినోత్సవం విద్యుత్ సమస్యలపై 35 మంది వినియోగదారుల వినతులు రబీలో ఆరుతడి పంటలనే సాగు చేయాలి.ఎస్ఈ నారాయణ నాయక్ ఎంప్లాయీస్ బిల్డింగ్‌లో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఎస్ఈ నారాయణ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 35 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు లో వోల్టేజ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.బుడగజంగాల కాలనీ సమస్యలపై పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతల నరసింహులు, కౌన్సిలర్లు బట్టి ఉదయ్,జుబేర్ వినతిపత్రం అందజేశారు. ఘనపూర్ మండల సమస్యలపై సర్పంచులు సాయిలు,లక్ష్మీనారాయణ, మాధవరెడ్డి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఈ నారాయణ నాయక్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రబీలో రైతులు ఆరుతడి పంటలనే సాగు చేయాలని సూచించారు. వినియోగదారుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్,విజయ్,ఎస్సీఓ కొండారెడ్డి,డీఈ రామేశ్వర స్వామి,ఏఓ మార్తయ్య పాల్గొన్నారు.

టెండర్ లో కోడ్ చేసిన గుత్తేదారులు అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పు అందించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జన సంఘర్షణ) : మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ 1076 అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కందిపప్పు వన్ కేజీ ప్యాక్ సరఫరా చేయుటకు ఆసక్తిగల ప్రభుత్వ వాణిజ్య పనుల శాఖ నందు రిజిస్టర్ అయిన మిల్లర్స్ హోల్సేల్ గవర్నమెంట్ ఏజెన్సీస్ వ్యాపారస్తుల నుండి గతంలోనే టెండర్లు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు తద్వారా ఈరోజు టెండర్ల కార్యక్రమం నిర్వహించి సమర్థత గల వ్యాపారస్తులకు నాణ్యమైన కందిపప్పు అందించేందుకు టెండర్లు దక్కించుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి హేమ భార్గవి, పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, మేనేజర్ జగదీష్, డీఈఓ రాజు,రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి సంబంధిత గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో 37 మందికి ఉచిత కంటి పరీక్షలు

- **18 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్**
- **లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర ఉచిత వైద్య సేవలు**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/నవంబర్ 3 (జన సంఘర్షణ): సామాజిక సేవే లక్ష్యంగా బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో మొత్తం 37 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం వారిలో 18 మందికి..!!! కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి, తదుపరి చికిత్స కోసం బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు కంటి వైద్య సహాయకులు సతీష్ తెలిపారు.

సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు : ఈ కార్యక్రమంలో బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేత్రి కిరణ్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ మేకల విఠల్, లయన్ సభ్యులు మేరు భరత్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉచితంగా..!!! కంటి పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి శస్త్రచికిత్సల కోసం మార్గం చూపుతున్న లయన్స్ క్లబ్ సేవలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co